తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
17 సెప్టెంబర్ 2025
పేజీలు : 08
Follow :



## ఏసీబీ వలలో అవినీతి
# తిమింగళం

### కోట్లకు పడగలెత్తిన ఏడీఈ అంబేద్కర్



- బంధువు ఇంట్లో రూ. 2 కోట్ల నగదు సీజ్
- ఏడీఈ అంబేద్కర్ ఇంట్లో కొనసాగుతున్న ఏసీబీ సోదాలు
- 1000 గజాల్లో ఫామ్‌హౌస్, కోట్ల నగదు, భారీ భూములు బయటపడ్డాయి!

**హైదరాబాద్,సెప్టెంబర్ 16(జనం సాక్షి) :** విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఆస్తులు చూసి అధికారులే విస్తుపోయారు. ఆదాయానికి మించిన సంపదలు సమకూర్చుకున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ బృందాలు మంగళవారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు విరామం లేకుండా సోదాలు చేపట్టాయి. అంబేద్కర్ నివాసంతో పాటు బంధువులు, కుటుంబ సభ్యుల ఇళ్లలోనూ తనిఖీలు జరిగాయి. రూ.2.18 కోట్ల నగదు బయటపడటంతో అందరూ ఆశ్చర్య పోయారు. ఈ డబ్బు చూసి అధికారులు కూడా ఒక్కసారి ఉలిక్కిపడ్డారు. అన్నీ రూ.500 నోట్ల కట్టలే.. రూ.200 నోట్లు కొన్ని మాత్రమే. నోట్ల లెక్కింపు యంత్రాల సాయంతో లెక్కలు తేల్చారు. భారీగా బంగారు ఆభరణాలు కూడా పట్టుబడ్డాయి. వాటి విలువ లెక్కించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. అంబేద్కర్‌ను అరెస్టు చేసి కోర్టుకు తరలించి రిమాండ్‌కు పంపారు. మొత్తం 15 బృందాలుగా విడిపోయి గచ్చిబౌలి, మాదాపూర్, హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ జిల్లాల్లో సోదాలు జరిగాయి. మణికొండలో 1000 గజాల ఫామ్‌హౌస్, శేరిలింగంపల్లిలో ఒక ఫ్లాట్, గచ్చిబౌలిలో జీ ప్లస్ 5 భవనం, సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో 10 ఎకరాల వ్యవసాయ భూమి, అక్కడే మరో 1000 గజాల వ్యవసాయ క్షేత్రం, 10 ఎకరాల అమ్తుర్ కెమికల్స్ ఫ్యాక్టరీ, హైదరాబాద్‌లో ఆరు రెసిడెన్షియల్ ఓపెన్ ప్లాట్లు, ఒక వ్యవసాయ క్షేత్రం, రెండు కార్లు, బ్యాంకు డిపాజిట్లు.. ఇలా భారీ సంపద బయటపడింది. బినామీల ఇళ్లలోనూ ఈ ఆస్తులు దాచినట్లు తెలుస్తోంది.ఏసీబీ డీఎస్పీ ఆనంద్ మాట్లాడుతూ.. సోదాలు ముగిసిన తర్వాత మరిన్ని వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. ఈ ఘటనతో అవినీతి అధికారులపై ప్రజలలో మరింత ఆగ్రహం పెరిగింది. సామాన్యులు కష్టపడి సంపాదిస్తుంటే.. అధికారులు ఇలా కోట్లు కూడబెట్టడం దారుణమని అంటున్నారు. మరిన్ని ఆస్తులు బయటపడే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు.



## టిఎల్ఎం మేళతో విద్యార్థులకు
# నాణ్యమైన బోధన

- మండల స్పెషల్ ఆఫీసర్ నాగరత్నం
- మండల విద్యాధికారి చాంప్లానాయక్ లోపలి పేజీలో

## వికారాబాద్ పోలీసుల
# పనితీరు బెస్ట్

- గంజాయి అనుమానంతో స్పెషల్ సర్చులు
- డీఐజీ తాప్సిర్ ఎగ్ బాల్



*గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలు ఉన్నట్లు అనుమానిస్తే స్పెషల్ సర్చులు నిర్వహించాలని డీఐజీ చార్మినార్ జోన్ తాప్సిర్ ఎగ్ బాల్ సూచించారు. వికారాబాద్ పోలీసుల పనితీరు అభినందనీయమని ప్రశంసించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, మాదక నియంత్రణలో పోలీసులు చురుకుగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల అమ్మకాలు, సరఫరాను అరికట్టేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. పోలీసులు ఈ దిశగా మంచి పని చేస్తున్నారని, దీనికి బెస్ట్ పెర్ఫార్మెన్స్‌గా ప్రశంసలు అర్హత పొందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, అధికారులు పాల్గొన్నారు.*

## భవిష్యత్ కృత్రిమ మేధస్సు నేటి సమాజానికి ఎంత అవసరం

- కొన్ సెట్ అర్జెంటీనా ప్రొఫెసర్ అనబెళ్ళ పేర్రాల్
- కేఎల్ యూనివర్సిటీలో అంతర్జాతీయ సదస్సు



## సమాజ నిర్మాణంలో
# ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, సెప్టెంబర్16(జనం సాక్షి) :** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం శంషాబాద్ మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మండల స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవహరి ంచిన ఎమ్మెల్యే మాజీ శంషాబాద్ పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా మహేందర్, స్థానిక ఎంపిడిఓ మున్నీ ,రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందిన పూర్వ మండల విద్యాధికారి దార్గుల రాంరెడ్డిని స్థానిక మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్‌ని, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందిన 6గురు ఉపాధ్యాయులను మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందిన 28 మంది ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు చక్కని విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయులే ఉత్తమ ఉపాధ్యాయులేనని అభివర్ణించారు. ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తులలో గొప్ప వృత్తి అని ఉపాధ్యాయులను కొనియాడారు. ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మధుకర్, కిష్టారెడ్డి ఉపాధ్యాయ సంఘాల నాయకులు బాల్ రెడ్డి, దార బాలరాజ్, భాస్కర్, వీరమల్లేష్, వివిధ నాయకులు, ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే డ్రాఫ్ట్ బీర్ పాలసీ నిర్ణయం సిగ్గు చేటు

- మైక్రో బ్రేవరీల ఏర్పాటుకు ఎక్సైజ్ శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్ ను రద్దు చేయాలి
- రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ జాయింట్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన ఏఐవైఎఫ్ రాష్ట్ర బృందం

## ఆలయ ప్రహరీ గోడని ఢీకొని ట్యాంకర్ బోల్తా



**ఉప్పల్ సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** ఉప్పల్ ఎన్జీఆర్ఐ సమీపంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రహరీ గోడను ఢీకొని ఏపి 02 టిఏ 888 సెప్టిక్ ట్యాంకర్ బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ కం ఓనర్ కుమార్ నాయక్ కు తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. నిద్రమత్తులో ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. పోలీసులు ట్యాంకర్ ను తొలగించి, రోడ్డుపై ట్రాఫిక్ ను పునరుద్ధరించారు.

## ఉస్మానియా యూనివర్సిటీలో ఇంగ్లీష్ కమ్యూనికేషన్ కోర్సు ప్రారంభం



**ఓయూ సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలోని సెంటర్ ఫర్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ ట్రెయినింగ్ (సెల్ట్) 'ఇంగ్లిష్ కమ్యూనికేషన్ స్కిల్స్ పర్సనాలిటీ డెవలప్మెంట్' కోర్సును 22న ప్రారంభిస్తోంది. ఈ తరగతులు సాయంత్రం 6 నుండి 7:30 గంటల వరకు జరుగుతాయి. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 20లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సెల్ట్ డైరెక్టర్ ప్రొ.సవీన్ సౌద తెలిపారు. మరిన్ని వివరాలకు 79899 03001 నంబరుకు ఫోన్ చేయవచ్చు.

## ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి



**ఓయూ సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** ఓయూ పెండింగులో ఉన్న 8500 కోట్ల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వాన్ని దశల వారీగా ఈ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## బీజేపీ అధ్వర్యంలో రక్తదాన శిబిరం

**కేశంపేట సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో నేడు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు బిజెపి మండల నాయకులు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# వెంకటేశ్వర కాలనీలో విస్తృతంగా పర్యటించిన రజిత పరమేశ్వర్ రెడ్డి

- **అభివృద్ధి పనులతో కాలనీలలో సమస్యల పరిష్కారం**
- **ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్ సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** అభివృద్ధి పనులతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలలో సమస్యలను పరిష్కరిస్తున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు.మంగళవారం ఉప్పల్ డివిజన్లోని వెంకటేశ్వర కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్న రజిత పరమేశ్వర్ రెడ్డి వెంకటేశ్వర కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి కాలనీలో ఎదుర్కొంటున్నా ప్రధాన సమస్యలు తీసుకువచ్చారు. కాలనీలోఅండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణం పనులు రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు.అతిత్వరలో వెంకటేశ్వర కాలనీలో మిగిలిన సీసీ రోడ్ల నిర్మాణం పనులను పూర్తి చేస్తామని రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు అధికారి సత్యనారాయణ ,వెంకటేశ్వర కాలనీ ఆధ్యక్షులు



ఏసోజు నరసింహ చారి ,బాకారం లక్ష్మణ్ ,సల్ల ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, చంద్రశేఖర్, అన్నపురెడ్డి అపూర్ణ ,సోమయ్య, పేరయ్య, రవీందర్ , శ్రీనివాసరావు, బాబీ,ముకుంద, కే వెంకటేష్ గౌడ్, స్వామి,వెంకటేష్ యాదవ్, వెంకటరమణ రెడ్డి ఆర్ సురేష్, పాల్గొన్నారు.

# అమరుల ఆశయాలను కొనసాగిద్దాం : సిపిఐ

**అబ్దుల్లాపూర్ మెట్టు, సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో బలి అయిన అమరుల ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర నాయకులు ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డి పిలుపునిచ్చారు. సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలోని జన్నరం కాలనీ శాఖ, పెద్ద అంబర్పేట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. ముందుగా వీర తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మం బిక్షం విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. అనంతరం అబ్దుల్లాపూర్ మెట్టు మండల కేంద్రంలో సిపిఐ జెండాను ఆందోజు రవీంద్ర చారి ఎగరవేయగా, జన్నరంలో ముత్యాల యాదిరెడ్డి పార్టీ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనలో రైతులు, మహిళలు ఎదుర్కొన్న దోపిడీ, అన్యాయాలే రైతాంగ సాయుధ పోరాటానికి కారణమని గుర్తుచేశారు. "ఆ పోరాటం మతాల మధ్య కాదని, అది ఆత్మగౌరవం కోసం, తెలంగాణ అస్తిత్వం కోసం సాగిందని" వారు స్పష్టం చేశారు. అమరుల త్యాగాలను యువతరం తెలుసుకొని, వారి ఆశయాల సాధనలో కృషి చేయాలని పిలుపునిచ్చారు.అదే విధంగా, సెప్టెంబర్ 17న రావి నారాయణరెడ్డి ఫేజ్-3 భూ పోరాట కేంద్రంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి



చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర హరి సింగ్ నాయక్, అబ్దుల్లాపూర్ మెట్టు సహాయక కార్యదర్శి కేతరాజు నరసింహ, మంజుల, ఆమనిగంటి వెంకన్న, వేణుగోపాల చారి, యాదగిరి సార్, రమేష్ నాయక్ ప్రియా, బిక్షపతి, ఆటో రాములు, ఏనుగంటి లక్ష్మి, చీరాల లక్ష్మి, వాసిరెడ్డి లక్ష్మి, అన్నపూర్ణ, నారాయణ, బుజ్జి, జ్యోతి, విమల పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడలు ముఖ్యమే : మేడ్చల్ జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి



**శామీర్ పేట్ (జనంసాక్షి):** ఉమ్మడి శామీర్ పేట్ 69వ ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి క్రికెట్ సెలక్షన్స్ మంగళవారం బొమ్మరాసి పేట్‌లోని శాంతినికేతన్ విద్యాలయ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. శామీర్ పేట్, మూడు చింతల పల్లిలోని ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎదుగుదలకు దోహదం చేస్తా యని, కేవలం చదువులకు మాత్రమే ప్రాముఖ్యత నిస్తూ క్రీడలను మొబైల్ ఫోన్లకు పరిమితం చేస్తున్నారని , దీనివల్ల నేటి యువత ఒత్తిడిని తట్టుకోలేక పోతు న్నారని ఆయన అన్నారు. ప్రతి పాఠశాల క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గెలు పోటములు అనేవి సహజమని, ఓటమికి కృంగిపోకుండా విజయం దిశగా పోరాడి గెలుపు తీరాలకు చేరాలని. తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని ఆయన సూచించారు. ఎస్ జి ఎఫ్ జోనల్ క్రీడల కార్యదర్శి గుర్రం సత్తిరెడ్డి మాట్లాడు తూ.. గత సంవత్సరం జిల్లా స్థాయి అండర్ - 17 విభాగంలో మొదటి స్థానంలో నిలిచామని అదే వరవడిని కొనసాగిస్తూ ఈ సంవత్సరం కూడా అదే ఫలితం పునరావృత్తం అయ్యేలాగా అండర్ - 17, అండర్ -14 విభాగాలలో ప్రతి ఒక్క క్రీడాకారుడు కష్టపడాలని అన్నారు. ఈ సెలక్షన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను త్వరలో జరగ బోయే మేడ్చల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్న మెంట్‌లో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ విద్యాలయ ప్రిన్సిపల్ దీపక్ రతన్, వ్యాయామ ఉపాధ్యాయులు మదన్ మోహన్ రెడ్డి, నరేష్, రాజశేఖర్, పి నరేష్, క్రికెట్ కోచ్ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని మల్కాజిగిరిలో నిర్మించాలి

**మల్కాజిగిరి,సెప్టెంబర్16(జనంసాక్షి):** సమీకృత రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని మల్కాజి గిరిలో నిర్మించాలని స్థానికులతో కలిసి మల్కాజిగిరి డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ సభ్యులు మల్కాజిగిరి సబ్ రిజిస్టార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మల్కాజిగిరి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని సమీకృత రిజిస్ట్రేషన్ కార్యాలయం పేరుతో మల్కాజిగిరి నుండి బోడుప్పల్ కీ తరలించాలన్నా నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఉన్నతాధికారులు వెంటనే వెనక్కు తీసుకోవాలని, సబ్ రిజిస్టర్ కార్యాలయం ప్రక్కనే ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 278లో దాదాపు రెండు ఎకరాల కాళీ స్థలం ఎన్నో సంవత్సరాల నుండి నిరుపయోగంగా ఉందని ఆ స్థలంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమీకృత రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని నిర్మించాలని వినతి పత్రంలో పేర్కొని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సబ్ రిజిస్టర్ ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూలపల్లి సుందర్ యాదవ్, పొనగంటి హరి, కుట్టి శ్రీనివాస్ యాదవ్, బులెట్ శ్రీనివాస్, సాయి నరేశ్, సానాది శంకర్, చేకొండ నరేష్ బాబు, ప్రశాంత్, సొల్ల శ్రీనివాస్, ఐలయ్య, వడ్డీ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# ముడిమ్యాల బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోవందమంది చేరిక

- కాంగ్రెస్ తోనే గ్రామాలభివృద్ధి ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల, సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** కాంగ్రెస్ తోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం త్వరలో రానుందని చేవెళ్ల శాసన సభ్యులు కాలె యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామ పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వీడి సుమారు వందమంది పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువాలు కప్పి ఎమ్మెల్యే కాలే యాదయ్య ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముడిమ్యాలలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అయ్యిందని, రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి సమిష్టి గా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు పడాల ప్రభాకర్, బీసీసెల్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు స్వరూప, సుమలత సాయినాథ్, సీనియర్ నాయకులు హరికిషన్ రెడ్డి, వార్డు సభ్యులు జి. నర్సింలు, దుర్గేష్, పీఏసీఎస్ డైరెక్టర్ రాములు, గోనె జంగారెడ్డి, సత్యనారాయణ. పడాల మహేందర్, జనార్ధన్, మైనార్టీ నాయకులు వాజీద్, శ్రీనివాసరెడ్డి(కెఎల్ఆర్), సీహెచ్ .గోపాల్, సాయిలు, రామచంద్రయ్య, రవి, భాస్కర్, సునీల్, సంజీవ్, మల్లేష్, ఎండీ. నయిమ్, ఖాజమీయా, హైమద్. హనీప్, చిరంజీవి, పడాల బాబు కుమార్, భాస్కర్, బూర్ల నిరంజన్, ప్రవీణ్. మల్లప్ప, దీనేష్ రెడ్డి. భరత్ రెడ్డి. రామచంద్రయ్య, లక్ష్మయ్య తదితరులున్నారు. బీఆర్ఎస్ వీడి కాంగ్రెస్ లో చేరిన వారిలో వై. సుధాకర్, జనార్ధన్. యాదయ్య. వెంకటయ్య, జి. సామయ్య, అబ్దుల్ నబీ, అబ్దుల్ హాఫీజ్, జె. సామయ్య, వై. శంకర్, ధన్ రాజ్. ఈ. రాజు, వై. జంగయ్య, జె. నరేష్, సురేష్, వేణు. దీపక్, మ హేందర్. ఉదయ్, గోవర్ధన్ రెడ్డి. రాముని, సీహెచ్. కరుణాకర్, పవన్, డేవిడ్. దర్శన్, శ్రీరామ్. రాము, లున్నారు.

## వేలకోట్ల ఆర్థిక భారాన్ని వారసత్వంగా ఇచ్చినా,

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం

- బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్

**హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** ఫీజు రియంబర్స్ మెంట్ పేరుతో గత ప్రభుత్వం రూ.12 వేల కోట్ల ఆర్థిక భారాన్ని ప్రభుత్వంపై మోపిన, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన కొనసాగుతుందని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ప్రశంసించారు. ప్రతి రూపాయిని ప్రజా సంక్షేమం కోసం ఖర్చు పెట్టాలనే లక్ష్యంతో మంత్రుల సమన్వయంతో, ఒకే మాటపై నిలబడి పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుండి మంత్రులు, ఎమ్మెల్యేలు అందరినీ కలుపుకొని పోతూ ప్రజలకు పటిష్ట పాలన అందిస్తున్నారని ఇతర రాష్ట్రాలలోని కాంగ్రెస్ ప్రభుత్వాలకు అండగా నిలుస్తున్నారని, రాష్ట్రంలో గత ప్రభుత్వం కొండలు, గుట్టలు ఉన్న భూములకు రైతుబంధు చెల్లించింది కానీ రేవంత్ ప్రభుత్వం వచ్చాక రైతుబంధు చెల్లింపునకు భూ పరిమితి నిర్ణయించి నిజమైన సాగుభూములకే పథకం వర్తించేలా చేశారన్నారు. దీనితో ఎంతో ప్రజాధనం దుర్వినియోగం కాకుం డా, నిజమైన రైతులకు న్యాయం జరుగుతుందని అన్నారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల ప్రజాధనాన్ని గత ప్రభుత్వం దుర్విని యోగం చేసిందని, అధికార దాహంతో గత ప్రభుత్వం, తన పార్టీ పేరునే మార్చుకుందని అన్నారు. ఉన్నత విద్యాసంస్థలకు గత ప్రభుత్వం రూ.12 వేల కోట్ల పైచిలుకు బకాయి పడితే ఉన్నత విద్యాసంస్థలు బంద్ చేస్తున్నా మని పిలుపు ఇచ్చిన 24 గంటల్లోనే వారి సమస్యలకు పరిష్కారం చూపుతూ రూ.600 కోట్ల ఫీజు రియంబర్స్ మెంట్, రెండు విడతలగా విడుదల చేస్తామని ముఖ్యమంత్రి, మంత్రులు ప్రకటించడం విద్యార్థి లోకం పై కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అని అన్నారు.



## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ

**శామీర్ పేట (జనంసాక్షి):** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేటలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద శామీర్ పేటకు చెందిన పెర్క యాదగిరి ( దాబా యాదగిరి ), మౌనిక దంపతులు వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.



## పాఠశాల స్థాయిలో నాయకత్వ వ్యవస్థ ఏర్పాటు చేయడం మంచి నిర్ణయం

- పాఠశాలలో వనమహోత్సవ కార్యక్రమం

**బొంరాస్ పేట, సెప్టెంబరు 16,(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాల స్థాయి నుండి విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందిం చడానికి విద్యార్థులతో పాఠశాల స్థాయి నాయకత్వ వ్యవస్థను ఏర్పాటు చేయడం మంచి నిర్ణయమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అంజిల్ రెడ్డి అన్నారు.మంగళవారం ఏర్పుమళ్ళ ప్రాథమికోన్నత పాఠశాలలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రెడ్డి,మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు కవిత,పంచాయతీ కార్యదర్శి రమేష్ రాథోడ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అంగన్వాడీలపై లాఠీచార్జీ దుర్మార్గమైన చర్య

- సీఐటీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎ.అశోక్



**కాప్రా, సెప్టెంబర్ (జనంసాక్షి) :** అంగన్వాడీ టీచర్లపై లాఠీ ఛార్జ్ చే యడం దుర్మార్గమైన చర్య అని సిఐటియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఏ అశోక్ పేర్కొన్నారు. నూతన విద్యా విధానం (ఎన్ఈపీ-2020)ని రాష్ట్రంలో అమలు చేయొద్దని, అంగన్వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టిన అంగన్వాడీ టీచర్లపై లాఠీచార్జీ చేసి, అరెస్టులు చేయడాన్ని సీఐటీ యూ మేడ్చల్ -మల్కాజ్‌గిరి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. కొడంగల్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటి వద్ద నిరసన తెలిపేందుకు వెళ్తున్న అంగన్వాడీ టీచర్లు, సీఐటీయూ రాష్ట్ర నాయకు రాలు జయలక్ష్మిపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం తగదని పేర్కొంది. ఈ మేరకు సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఎ.అశోక్, జె.చంద్రశేఖర్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిన నూతన విద్యా విధానం వల్ల ఐసీడీఎస్‌తో పాటు విద్యా వ్యవస్థకే ముప్పు వాటిల్లుతుందని విమర్శిం చారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు చేయడానికి పూనుకో వడం పేద ప్రజలతో పాటు అంగన్వాడీ వర్కర్లకు తీవ్ర నష్టం కలిగిస్తు ందని ఆందోళన వ్యక్తం చేశారు. నూతన విద్యావిధానాన్ని అమలు చేయొద్దని, అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అఖిల భారత సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేషన్ జాతీయ కార్యవర్గం

- తెలంగాణ నుండి ఇద్దరు ప్రతినిధులు జాతీయ కార్యవర్గానికి ఎన్నిక

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** అఖిల భారత సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేష న్ జాతీయ కార్యవర్గానికి దేశ వ్యాప్తంగా ఎన్నికైన 15 మంది కార్యవర్గ సభ్యులలో తెలంగాణ నుండి ఇద్దరు ప్రముఖ వ్యక్తులు పదవులను దక్కించుకున్నారని మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్గనైజే షన్ కార్యదర్శిగా పి.రామచంద్రయ్య, ఉపాధ్యక్షు డిగా పి.విశ్వనాథంలు జాతీయ కార్యవర్గ కమిటీ ఎన్నుకోవడంతో జాతీయ స్థాయిలో తెలంగాణకు పెరుగుతున్న పరపతి, సీనియర్ సిటిజన్స్‌లో నాయకత్వ పటుత్వాన్ని హైలైట్ చేస్తుందన్నారు. వారి ఎన్నిక రాష్ట్రానికి గర్వకారణం, జాతీయ స్థాయిలో తెలంగాణ సమస్యలు, ఆకాంక్షలపై ఎక్కువ దృష్టిని కేంద్రీకరిస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు. పి.రామచంద్రయ్య, పి.విశ్వనాథం ఇద్దరికీ అభినందనలు తెలియజేశారు. తమ కొత్త బాధ్యతలలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## యూరియా కోసం రైతులు పడిగాపులు




**బషీరాబాద్, సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం వద్ద వివిధ గ్రామాల రైతులు ఉదయం నుండి సాయంత్రం వరకు పడిగాపులు కాస్తు యూరియా కోసం సతమతమవుతున్నామని అన్నారు.మండల వ్యవసాయ అధికారి అనిత అక్కడికి చేరుకొని 400 వందల బస్తాలు యూరియా వచ్చింది,ఒక్కొక్క రైతుకు రెండు బస్తాలు ఇస్తున్నామని తెలిపారు.రైతులు ఆందోళన చేయడంతో సొసైటీ సిబ్బంది బందప్ప,పోలీసు సిబ్బంది సహకారంతో క్యూ పద్ధతిలో టోకెన్ ద్వారా యూరియా ఇస్తున్నామని తెలిపారు.పది ఎకరాల పొలానికి రెండు బస్తాల యూరియా ఎలా సరిపోతుందని యూరియా లేక వరి,పత్తి పంటలు బ్బతింటున్నాయని,ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల కోసం యూరియా అందుబాటులోకి తీసుకురావాలని రైతులు కోరడం జరిగింది.

## రెండు రోజుల సీఐఐ పేపర్‌టెక్ 19వ ఎడిషన్ ప్రారంభం

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** 'మేక్ ఇండియన్ పల్ప్ కాగితపు పరిశ్రమను ప్రపంచ స్థాయిగా మార్చండి' అనే థీమ్‌తో భారతదేశ పల్ప్ కాగితపు రంగంలో ఇంధన సామర్థ్యాన్ని పెంపొం దించే సీఐఐ పేపర్‌టెక్ 19వ ఎడిషన్ రెండు రోజు ల సెప్టెంబర్ 16,17 సమావేశం మంగళవారం హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసీసీ)లో ప్రారంభమైనట్లు భారతీయ కాగితపు తయారీదారుల సంఘం(ఐపిఎంఏ) అధ్యక్షుడు, నైని పేపర్స్ లిమిటెడ్ ఎండీ పవన్ అగర్వాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరిశ్రమ నాయకులు, ఆవిష్కర్తలు, వాటాదారులను ఒక చోట చేర్చి ఈ రంగాన్ని అంతర్జాతీయ ప్రమాణా లకు పెంచే వ్యూహాలను ఈ కార్యక్రమంలో చర్చించినట్లు చెప్పారు. ఇండియన్ న్యూస్‌ప్రింట్ తయారీదారుల సంఘం(ఐఎన్ఎంఏ) వైస్ ప్రెసి డెంట్, ఎమామి పేపర్ లిమిటెడ్ సీఈఓ సుశీల్ కుమార్ ఖేతాన్, భారతీయ వ్యవసాయ, రీసైకిల్డ్ పేపర్ మిల్స్ అసోసియేషన్(ఐఎఆర్‌పిఎంఎ) అధ్యక్షుడు, రామా పేపర్ మిల్స్ లిమిటెడ్ ఛైర్మన్, ఎండీ ప్రమోద్ అగర్వాల్ పేపర్ సెక్టార్‌లో ఉత్తమ అభ్యాసాల మాన్యువల్(వాల్యూమ్ 13) విడుదల చేశారు. అనంతరం పల్ప్, పేపర్ రంగానికి విశేష కృషి చేసిన శేష సాయి పేపర్, బోర్డ్స్ లిమిటెడ్ చైర్మ న్ ఎన్.గోపాలరత్నంను విశిష్ట వ్యక్తిత్వ అవార్డుతో సత్కరించారు.



## నేడు మండలానికి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రాక



**బొంరాస్ పేట,సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** మండల పరిధిలోని నాందార్ పూర్ గ్రామానికి బుధవారం ప్రభుత్వ చీఫ్ విప్,ఆలూరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్సీ మల్లేశం,ఆల్ ఇండియా గొర్రెల సంఘం అధ్యక్షుడు నాగేష్ రానున్నట్లు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కురుమ సంఘం సభ్యులు శ్రీశైలం,రాజు, బాలప్ప వెల్లడించారు.గత నెలలో హైదరాబాద్ బీజాపూర్ 163వ జాతీయ రహదారిపై 70 గొర్రెలు మృతి చెందిన సంఘటనకు సంబంధించి బాధిత కుటుం బ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమానికి కురుమ సంఘం సభ్యులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం వేడుకలు




**కొడంగల్ ,సెప్టెంబర్ 16(జనంసాక్షి):** ప్రభుత్వ డీగ్రీ కళాశాల, కోడంగల్ లో ఈరోజు ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఓజోన్ అనునది వాతావరణం యొక్క స్ట్రాటో ఆవరణంలో నీలి రంగులో ఉన్న ఒక అమూల్యమైన వాయువు అని, ఇది సమస్త జీవరా శిని చర్మ కాన్సర్, క్యాటరాక్ట్ వంటి భయంకర ఆరోగ్య సమస్యలకు కారణమయ్యే అతినీలలోహిత కిరణాల నుండి ఒక గొడుగు వలె సంరక్షిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణ స్పృహ కలిగి ప్రకృతి హితంగా ప్రవర్తించాలని కోరారు. రిఫ్రిజిరేటర్లు మరియు ఎయిర్ కండిషనర్లలో వాడే క్లోరో ఫ్లోరో కార్బన్ లకు బదులుగా హైడ్రోఫ్లోరో కార్బన్లు, హైడ్రో ఫ్లోరో ఈథర్లు వంటి సురక్షిత రసాయనాలను వాడాలని తెలిపారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి యం. హరిప్రియ క్లోరో ఫ్లోరో కార్బన్ వంటి ఓజోన్ వినాశకాలు ఓజోన్ పోరతో చర్య నొంది దానిని ధ్వంసం చేసే విధానాన్ని నమూనాలతో వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక స్కిట్ ద్వారా పర్యావరణం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, టి. రాంబాబు, ఆర్. శ్రీనివాస్, డా. వి. శ్రీధర్ కుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మొయినాబాద్ 16 (జనం సాక్షి):** మండలంలోని అమ్డాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో 1997-98లో విద్యనభ్యసి ంచిన 10వ తరగతి బ్యాచ్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళ నం సోమవారం జరిగింది. మం డల పరిధిలోని అమ్డా పూర్ రెవె న్యూ పరిధిలోని ఓ ఫామ్ హౌస్ లో పూర్వ విధ్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులకు పాఠాలు బోధించిన రాములు, నర్సింగ్ రావు, వెంకటేశం, రవీంద్ర నాథ్, అమరేందర్ రెడ్డి, గోపాల్ మాస్టారు లకు విద్యార్థులంతా పుష్పాలతో పాదాభిషేకం చేసి శాలువాలతో సన్మానించారు. అనంతరం విద్యార్థులంతా నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం వారు చేస్తున్న ఉద్యోగాలను గురించి మాట్లాడుకున్నారు. ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమాలే ప్రభుత్వ ధ్యేయం

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల, సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** గ్రామాల అభివృద్ధే సంక్షేమాలే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మంగళ వారం చేవెళ్ల మండలంలోని ముడిమ్యాల, కుమ్మెర, గొల్లపల్లి, ధర్మసాగర్, గుండాల, లక్ష్మీగూడ, సాయి రెడ్డిగూడ, అల్లావాడ, చన్వల్లి, రావులపల్లి తదితర గ్రామాల్లో హెఎండిఏ నిధులు మొత్తం రూ.2 కోట్ల 30 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణం, వీధిలైట్ల ఏర్పాటు కోసం ఎమ్మెల్యే కాలే యాదయ్య భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ..ప్రజల సంక్షేమం కోసం ప్రజాప్రభుత్వం పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తుందన్నారు. గ్రామాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు వీధి దీపాలు ఏర్పాటు కోసం పెద్దమొత్తంలో హెఎండిఏ నిధులు తీసుకరావడం జరిగిందన్నారు. కొత్తగా శంకుస్థాపన చేసిన గ్రామాల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా నీసే రోడ్ల నిర్మాణంతరం వీధి దీపాలు ఎర్పాటుకు పెద్ద మొత్తంలో హెఎండిఏ నిధులు తీసుకరావడం జరిగిందన్నారు. కొత్తగా శంకుస్థాపన చేసిన పనులు తొందరలోనే పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో గ్రామాల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టుబోతున్నట్లు చెప్పారు. గ్రామాల్లో అర్హులైన పేదలు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. చేవెళ్ల పట్టణ కేంద్రం మీదుగా గ్రామాలకు ఉన్న లింకు రోడ్ల ను బీటి రోడ్లుగా మార్చేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. చేవెళ్ల మండలంలోని ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి ప్రజాసేవలో భాగంగా సామాజిక సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం ముడిమ్యాల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా బెల్టు, బూట్లు, టైలు అందించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనే ప్రతాప్ రెడ్డి, నక్క బుచ్చిరెడ్డి, ఎంపీడీవో హిమబిందు, పీఆర్డీఈ గణేశ్, ఏఈలు గీతశ్రావంతి, ప్రభాకర్, మాజీ సర్పంచ్లు శైలజా ఆగిరెడ్డి, దావల్గారి గోపాల్ రెడ్డి, రాజశేఖర్, శశికల పాండుగౌడ్, శ్రీనివాస్, ప్రభాకర్, శ్రీనివాస్, రాంచంద్రయ్యగౌడ్, మధుసుదన్గుప్తా, రాంరెడ్డి, లక్ష్మణ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు రాములు, స్వరూప, మార్కెట్ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ రాములు, చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ మహిళ ప్రధాన కార్యదర్శి గోనే సరితాప్రతాప్ రెడ్డి, మండల అధ్యక్షురాలు సమతా వెంకట్ రెడ్డి నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వీరేశం, ఆయా గ్రామాల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిఎల్ఎం మేళతో విద్యార్థులకు నాణ్యమైన బోధన

- మండల స్పెషల్ ఆఫీసర్ నాగరత్నం
- మండల విద్యాధికారి చాంప్లానాయక్



**తలకొండపల్లి సెప్టెంబర్16(జనంసాక్షి):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి చాంప్లానాయక్ ఆధ్వర్యంలో ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు టిఎల్ఎం మండల స్థాయి మేళా మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల స్పెషల్ ఆఫీసర్ నాగారత్నం,మండల అభివృద్ధి అధికారి శ్రీకాంత్ హాజరై ఉపాధ్యాయులు ప్రదర్శించిన టిఎల్ఎం లను తిలకించారు.అనంతరం వారు మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధన అభ్యాసన సామాగ్రి ఉపయోగించడం ద్వారా విద్యార్థులకు అర్థవంతంగా బోధన అందుతుందని అన్నారు.రాష్ట్ర విద్యా వ్యవస్థలో రంగారెడ్డి జిల్లాలోనే తలకొండపల్లి మండలాన్ని ముందంజలో ఉండేలా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని సూచించారు.టిఎల్ఎం మేళాలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వెల్జాల్ ప్రాథమిక పాఠశాల,ఇర్రాయపల్లి ప్రాథమిక పాఠశాలలకు ప్రశంస పత్రంతోపాటు మెమెంటుతో సత్కరించారు. మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని,మండల విద్యాధికారి చాంప్లా నాయక్ ఆధ్వర్యంలో మండలంలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు ఇటీవల జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన విష్ణు మూర్తి,సువర్ణ,అరవింద్,పాండు,లను పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు.అదేవిధంగా మండలంలోని పలు ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను ఎంపిక చేసి పూలమాల శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేశారు.ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ నాగారత్నం,ఎంపీడీవో శ్రీకాంత్,మండల విద్యాధికారి చాంప్లా నాయక్ మాట్లాడారు.ఉపాధ్యాయులు అంకితాభావంతో విద్యా బోధన చేసి విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,ఉపాధ్యాయ సంఘ బాధ్యులు, ఎమ్మార్పీ బృందం తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధస్సు భూవిజ్ఞాన పరిశోధనలకు కేంద్రంగా కేఎల్ హెచ్

- అజీజ్ నగర్ క్యాంపస్ ఎర్త్ సెన్స్ 2025 అంతర్జాతీయ సదస్సుకు ఆతిథ్యం



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** హైదరాబాద్‌లోని కేఎల్ హెచ్ అజీజ్ నగర్ క్యాం పస్, సెప్టెంబర్ 16 నుంచి 18, 2025 వరకు జర గబోయే ఐఈఈఈ అంతర్జాతీయ సదస్సు 'నెక్స్ట్ జెన్ టెక్నాలజీస్ ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ జియో సైన్స్ రిమోట్ సెన్సింగ్ ఎర్త్ సెన్స్ 2025'కు మంగళవారం ప్రారంభించిందని కేఎల్ డీమ్డ్ టూ బి యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ఎర్. కోనేరు లక్ష్మణ్ హవీష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రపంచ స్థాయి సమావే శం ద్వారా శాస్త్రవేత్తలు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు, విద్యార్థులు కృత్రిమ మేధస్సు, భూవి జ్ఞానం, రిమోట్ సెన్సింగ్, అంతరిక్ష సాంకేతిక పరి జ్ఞానాల తాజా పురోగతులను పంచుకోనున్నారని తెలిపారు. సదస్సుకు ఐఈఈఈ, జియో సైన్స్ అండ్ రిమోట్ సెన్సింగ్ సొసైటీ(జిఆర్ఎస్ఎస్) సాంకేతిక సహకారం అందిస్తుండగా, జిఆర్ఎస్ఎస్ ఉపసమితులు, టిసిఎస్ రీసెర్చ్, అర్బన్ కిసాన్ వంటి సంస్థల ఆర్థిక సహాయం, డెవలప్మెంట్ సీడ్, ఐఎస్పి ఆర్ఎస్ వంటి జ్ఞాన భాగస్వాములు మద్దతు అందిస్తున్నారు. ఎర్త్ సెన్స్ 2025 పరిశోధనల ప్రచారం, సహకారం, జ్ఞాన మార్పిడి కోసం ప్రత్యేక వేదికగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొ.అనాబెల్లా ఫెర్రల్ (కొనిసెట్, అర్జెంటీనా), ప్రొ.నార్మా అలియాస్(యూటీఐ, మలేషియా), డా.నీలేష్ దేశాయి(డైరెక్టర్, స్పేస్ అప్లికేషన్స్ సెంటర్-ఇస్రో ), బోహోరి మహత్ పాల్గొని ప్రసంగించారు. ఈ సదస్సును ప్రిన్సిపాల్ డా.ఏ.రామకృష్ణ ఆధ్వర్యంలో, కన్వీనర్ డా.మౌస్మీ అజయ్ చౌరాసియా సమన్వయంతో, అధ్యాపకులు సిబ్బంది సహకారంతో నిర్వహిస్తున్నారు.

### మేడ్చల్‌లో రైల్వే వంతెన సిద్ధిలాలను సొంత ఖర్చులతో

# తొలగించిన ముల్లి జంగయ్య, వేముల మహేష్



**ఘట్కేసర్ సెప్టెంబర్, 16 (జనంసాక్షి) :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ రైల్వే వంతెన నిర్మాణం లో భాగంగా సోమవారం వంతెన పక్కన ఉన్న బిర్యానీ పాయింట్ తొలగించి అదేవిధంగా ఇరువైపులా ఉన్న సిద్ధిలాలను సొంత ఖర్చులతో తొలగింప జేస్తున్న ఘట్కేసర్ మున్సిపల్ సీనియర్ నాయకులు ముల్లి జంగయ్య యాదవ్, మేడ్చల్ బి- బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్. ఈ సందర్భంగా ముల్లి జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. ఘట్కేసర్ రైల్వే వంతెన నిర్మాణం లో భాగంగా వంతెన ప్రక్కన ఉన్న బిర్యానీ పాయింట్ తొలగింప చేసి వంతెన ఇరువైపులా ఉన్న సిద్ధిలాలను సొంత ఖర్చులతో ట్రాక్టర్ మరియు జేసీబీ తో తొలగిస్తూ.. వాహనదారులకు, అదేవిధంగా బస్సు మరియు ఇతర వాహనాలు రాకపోకలకు అనుగుణంగా ఉండేలా రోడ్డు చదును చేపిస్తున్నాం అని తెలుపుతూ, మరి కొద్దీ రోజుల్లో బిటి రోడ్డు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సారా శ్రీనివాస్ గౌడ్ , మాజీ కౌన్సిలర్ కడపొల్ల మల్లేష్, డీసీసీ కార్యదర్శి ఉల్లి మొయినార్టీ అధ్యక్షులు ఫరూక్, ఎస్సీసెల్ అధ్యక్షులు శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు సల్లూరి నర్సింగ్ రావు, మాజీ ఆలయ ధర్మకర్త మెరుగు నరేష్, గోదా గణేష్, కాయుమ్ , నర్సింగ్ రావు, సత్తి రెడ్డి, పాల్గొన్నారు.

## తల్లి కూతురు అదృశ్యం



**మొయినాబాద్ సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** తల్లి కూతురు అదృశ్యమైన ఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్కేపల్లి గ్రామానికి చెందిన గుగ్లోత్ మోహన్ నాయక్ వయస్సు (29) వృత్తి నగరంలోని ప్రైవేట్ ఉద్యోగిగా పని చేస్తున్నాడు. అతని భార్య గుగ్లోత్ సునీత వయస్సు (25) తన కూతురు మీనాక్షి వయస్సు(10) 13-09-2025 నాడు ఉదయం తన భర్తతో చిన్న గొడవ జరగడంతో మనస్థాపంతో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా తన కూతురు మీనాక్షిని తీసుకొని ఇంటి నుండి వెళ్లిపోయింది. తిరిగి ఇంటికి రాలేదు. తన భార్య కూతురి కోసం అన్ని ప్రదేశాలలో వెతికిన బంధువులకు కూడా ఫోన్ చేసి తెలుసుకున్న ఆచూకీ లభించలేదు . దీంతో ఆమె భర్త గుగ్లోత్ మోహన్ నాయక్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## పేద ప్రజలకు ఆపన్నహస్తం సీఎంఆర్ఎఫ్



**రాజేంద్రనగర్, సెప్టెంబర్16 (జనంసాక్షి):** ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల తో పేద ప్రజలకు ఆపన్నహస్తం లా మారిందని గుడిమల్కాపూర్ ఎఎంసి చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, ఖానాపూర్ మాజీ సర్పంచ్ ఆర్. నరసింహ లు పేర్కొన్నారు. మంగళవారం వారి సహకారంతో ఖానాపూర్ గ్రామానికి చెందిన కొమ్ము సుగుణమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం సిఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.60 వేలన చెక్కును ఎమ్మెల్యే లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారుని కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బతుకమ్మ, దసరా పండుగల ఏర్పాట్లను

### పరిశీలించిన కమీషనర్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో బతుకమ్మ, దసరా పండుగల ఏర్పాట్లను మంగళవారం మున్సిపల్ కమీషనర్ బిర్రు శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రాముఖ్యత గల పండుగ బతుకమ్మ పండుగ అని, ఈ బతుకమ్మ పండుగ, దసరా పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం పరిధిలోని పుల్లూరి రామయ్యపల్లి, మహబూబ్ పల్లి, భాస్కర్ గడ్డ, వేషాలపల్లి లో గల బతుకమ్మ ఆడు స్థలాలను పరిశీలించినట్లు తెలిపారు. బతుకమ్మ ఆడు స్థలాల్లో ప్రజలకు సమకూర్చవలసిన అవసరాల గూర్చి సంబంధిత అధికారులతో చర్చించి వాటిని తూచా తప్పకుండా అమలు పరచాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించారు, బతుకమ్మ ఆడు స్థలాలు చదును చేయడం, లైటింగ్ అరేంజ్మెంట్స్, చెరువుల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలకు తగు జాగ్రత్తలు తెలియపరుస్తూ కార్యాలయ సిబ్బంది ఎప్పటికప్పుడు తగు సూచనలు ఇవ్వాలని తెలిపారు. అదేవిధంగా పట్టణ పరిధిలో గల మహబూబ్ పల్లి లో సీసీ రోడ్ నిర్మాణ పనులను, భాస్కర్ గడ్డలో సిసి డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ బి. రజనీకర్, మున్సిపల్ టెక్నికల్ ఆఫీసర్ బి. మానస, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ జీ నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ లు, వార్డుల సిబ్బంది పాల్గొన్నారు.

## జిఎం కార్యాలయంలో టార్గెట్

### కమిటీ సమావేశం



**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** ఏరియా సింగరేణి జిఎం కార్యాలయలో జిఎం శ్రీనివాస్ అధ్యక్షతన జిఎం కార్పోరేట్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్,కార్పొరేట్ టార్గెట్ కమిటీ కన్వీనర్ మనోహర్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియా గనుల ఉత్పత్తి లక్ష్యాల నిర్ణయం కోసం టార్గెట్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో 2026-27 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను,బొగ్గు నాణ్యతను ఉత్పత్తి సాదించేందుకు అవసరమయ్యే యంత్రాలు,పని స్థలాలు,పరికరాలు,బొగ్గు ఉత్పత్తికి అవసరమైన భూసేకరణ, ఎదుర్కొంటున్న సమస్యలు,వాటి పరిష్కారం మొదలగు అంశాల పై కమిటి సభ్యులు చర్చలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపరితల గనుల జిఎం సూర్యనారాయణ రాజు,భూగర్భగనుల జిఎం రఘురాం రెడ్డి, ఐ,పిఎం శ్రీహరి,ఎస్ఒటు జిఎం సత్యనారాయణ, ఆర్కే 7 గ్రూప్ ఏజెంట్ కుర్మ రాజేందర్, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏవీ రెడ్డి,ఏజెంట్లు శ్రీధర్, వెంకటేశ్వర్లు, రవికుమార్,ఏరియా ఇంజనీర్ సాంబశివరావు, డీజీ

## రైతు వేదిక వద్ద, యూరియా

### కోసం పడిగాపులు

**పెంచికల్ పేట్ సెప్టెంబర్, 16,(జనంసాక్షి):** మండలంలోని రైతు వేదిక ఆధ్వర్యంలో, యూరియా కోసం రైతులు బారులు తీరడంతో, క్యూలో తొక్కిసా లాట, జరగకుండా ఉండ్డేకు, ఎస్. ఐ. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తూ ఏర్పాటు చేయడం జరిగింది. అన్నదాతలు దాదాపుగా, ఉదయం నుండి, మధ్యాహ్నం వరకు ఎండలో పడిగాపులు కాస్తూ నిల్చున్నారనితెలిపారు. ఇకనైనా యూరియా కొరత లేకుండా చూడాలని అధికారులను వేడుకున్నారు.ఎంలురవీందర్,సివిల్ ఆనంద్‌కుమార్, పాల్గొన్నారు.



## ఉత్సాహంగా, భక్తిశ్రద్ధతో చిలుకూరులో

## నిర్వహించబడిన ఉట్ల పండుగ



**మొయినాబాద్ సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని చిలుకూరులో సాంప్రదాయభరితంగా ఉట్ల పండుగ ఘనంగా నిర్వహించబడింది. భక్తి, ఉత్సాహం, మరియు సమాజ ఐక్యతను కలగలిపే ఈ పండుగ ద్వారా చిలుకూరు మళ్లీ ఆధ్యాత్మికతతో నిండిపోయింది. పవిత్రమైన చిలుకూరు బాలాజీ దేవాలయంలో నిర్వహించబడిన ఈ వేడుకకు పరిసర గ్రామాల నుంచి భక్తులు, కుటుంబాలు, హర్షధ్వానాలతో ప్రాంతం మొత్తం శ్రీవాసుదేవుని లీలల కు ప్రాణం పోసినట్లు అనిపించింది. "ఉట్ల పండుగ అంటే కేవలం హాండీ పగలగొట్టడం కాదు – అది వర్ణ, కుల, తరగతుల మధ్య ఉన్న భిన్నతలను తొలగించడం," "ఈ వార్షిక పండుగ మనందరినీ శ్రీకృష్ణుని చమత్కారాత్మకమైన, శక్తివంతమైన మరియు పరమాత్మతో ఐక్యతను ప్రతిబింబించే ఒక అనుభూతిగా మారుతోంది."

## సూరారం సిరి ఫ్యూచర్ కిడ్ స్కూల్లో ఫ్లవర్స్ డే సంబరాలు





**సూరారం:** సిరి ఫ్యూచర్ కిడ్స్ స్కూల్‌లో ఫ్లవర్స్ డే సంబరాలు ఘనంగా జరిగాయి. చిన్నా రులంతా ఉత్సాహంగా పాల్గొని, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కార్యక్రమం విజయవంతం చేశారు. ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి చిన్నారుల ప్రదర్శనలను ప్రశంసిస్తూ, ఈ డే ద్వారా పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించడంలో దోహదపడిందని తెలిపారు.